# ఇల్లెందు గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా

**మరోసారి ఎమ్మెల్యేగా హరిప్రియ గెలుపు ఖాయం**

**1న సీఎం సభను విజయవంతం చేయాలి..**

**రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్**

ఇల్లెందు, అక్టోబర్ 13: ఇల్లెందు గడ్డ.. బీఆర్ఎస్ అడ్డా అని, ఇక్కడ ఎమ్మెల్యేగా హరిప్రియ గెలుపు ఖాయమని రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఇల్లెందు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2014లో 63 సీట్లు, 2018లో 88 సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు మూడోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో దివ్యాంగులకు రూ.4,016 పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇక్కడ అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల ప్రజలూ కోరుతున్నారన్నారు. ఎమ్మెల్యే హరిప్రియ విజన్‌తో ఇల్లెందు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఇంటికి కనీసం ఇద్దరైనా పథకాల ద్వారా లబ్ధిపొందారన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా పోడు పట్టాలు అందుకున్నది ఒక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అన్నారు. అందులోనూ ఇల్లెందు నియోజకవర్గంలో అత్యధికంగా 18 వేల మంది గిరిజనులు 56వేల ఎకరాలకు పట్టాలు పొందారన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తయితే నియోజకవర్గంలోని 60వేల ఎకరాలకు పైగా సస్యశ్యామలమవుతాయన్నారు. ప్రస్తుత భద్రాద్రి జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య గత ఎన్నికల్లో ఓడిపోయినా బీఆర్ఎస్ అధిష్ఠానం ఆయనకు జడ్పీ చైర్మన్‌గా పదవి ఇచ్చిందన్నారు. కానీ ఇప్పుడు పార్టీని బయటకు వెళ్లారన్నారు. అతీ గతి లేని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడైన రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసేందుకు కార్యకర్తలు పనిచేయాలన్నారు. అనంతరం నవంబర్ 1న ఇల్లెందులో జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షించారు. సమావేశంలో ఎంపీలు కవిత, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మహబుబాబాద్ జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి, బొమ్మర వరప్రసాద్, శీలం రమేశ్, లక్ష్మణ్‌నాయక్, మూల మధుకర్‌రెడ్డి, శివాజీ, ఉమాదేవి, అంతోటి అచ్చయ్య, తాతా గణేశ్, సత్యనారాయణ, జనగం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**మున్సిపల్ చైర్మన్ నివాసంలో సమాలోచనలు**

రానున్న ఎన్నికల్లో ఏకతాటిపైకి నడిచి బీఆర్ఎస్‌ను గెలిపించాలని మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. ఇల్లెందు పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు నివాసంలో శుక్రవారం ఆమె రాజకీయ ఎత్తుగడలపై ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, మాలోతు కవితతో కలిసి సమాలోచనలు చేశారు. వారి వెంట జడ్పీ చైర్మన్ బిందు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ ఉన్నారు.

# బీఆర్ఎస్‌కే ఓటు అడిగే హక్కు

**కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలు సున్నా..**

**సీఎం కేసీఆర్ విజన్‌తోనే అభివృద్ధి సాధ్యమైంది**

**సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**

**తల్లాడ మండలంలో విస్తృత పర్యటన**



గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

తల్లాడ, అక్టోబర్ 13: '60 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమీ చేయలేదు.. కేవలం తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది.. కాబట్టి ఓటు అడిగే హక్కు ఒక్క బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది.' అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శుక్రవారం ఆయన అంబేద్కర్‌నగర్, మల్సూర్ తండా, రంగం బంజర, లక్ష్మీపురం గ్రామాల్లో విస్తృత పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. గ్రామగ్రామాన ప్రజలకు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. అనంతరం పలుచోట్ల నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందన్నారు. సీఎం కేసీఆర్ అడగకుండానే అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి ఐకాన్‌గా తీర్చిదిద్దానన్నారు. ప్రజలు ఇప్పటికి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని, మరోసారి గెలిపించి సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఎస్సీకి పథకం వర్తిస్తుందన్నారు. దళితబంధుపై అపోహలు ఉంటే ఎవరైనా చింతకాని మండలంలో పథకం ద్వారా యూనిట్లు పొందిన వారి జీవితాలను పరిశీలించవచ్చన్నారు. గ్రామాల్లో అవసరమైన ప్రతిచోట కమ్యూనిటీహాల్స్, రోడ్లు నిర్మించామన్నారు. వచ్చే నెలలో కల్లూరు జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. అనంతరం లక్ష్మీపురంలో ఒకే ఇంట్లో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన ఇద్దరిని ఎమ్మెల్యే సన్మానించారు. మృతురాలు మరియమ్మ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కో–ఆర్డినేటర్ దుగ్గిదేవర వెంకట్‌లాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు జొన్నలగడ్డ కిరణ్ బాబు, షేక్ బాబు, ఓబుల సీతారామిరెడ్డి, శీలం కోటారెడ్డి, కేతినేని చలపతిరావు, దిరిశాల దాసురావు, నాయుడు శ్రీనివాసరావు, బద్ధం కోటిరెడ్డి, బానోతు మోహన్, జీవీఆర్, బొడ్డు వెంకటేశ్వరరావు, కోడూరి వీరకృష్ణ, దూపాటి నరేష్ రాజు, శీలం శ్రీనివాసరెడ్డి, పమ్మి కృష్ణ పాల్గొన్నారు.



మరియమ్మ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సండ్ర

# అభివృద్ధి.. సంక్షేమాన్ని చూసే బీఆర్ఎస్‌లోకి వలసలు

**బీఆర్ఎస్‌ను గెలిపించండి..**

**హ్యాట్రిక్‌కు అవకాశమివ్వండి**

**ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**సారపాకలో 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక**



సారపాక : పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు

సారపాక, అక్టోబర్ 13: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీల నుంచి ఎక్కువ మంది గులాబీ గూటికి చేరుతున్నారని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. సారపాకలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ విప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయం వచ్చేసిందని, ఈ సమయంలో కొందరు స్వార్థపూరిత రాజకీయాలతో ప్రజల మధ్యకు వస్తారన్నారు. ప్రజలు వారి మాటలు నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లేనన్నారు. వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యకర్తలు బీఆర్ఎస్ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిగడపకూ తీసుకువెళ్లాలన్నారు. గెలుపు కోసం ప్రతిఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. పార్టీలో చేరి పార్టీ కోసం పనిచేసే వారికి ముమ్మందు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో చేసి చూపెట్టిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, నాయకులు కొనకంచి శ్రీను, గుల్ మహ్మద్, బాలి శ్రీహరి, ఖాదర్, దారం కృష్ణారెడ్డి, లక్ష్మీ చైతన్య రెడ్డి, పూర్ణ, చుక్కపల్లి బాలాజీ పాల్గొన్నారు.



బూర్గంపహాడ్ : మోరంపల్లిబంజరలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో ప్రభుత్వ విప్ రేగా

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

బూర్గంపహాడ్, అక్టోబర్ 13: మోరంపల్లిబంజర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 20 కుటుంబాలు శుక్రవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి ప్రభుత్వ విప్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కైపు నాగిరెడ్డి, యారం శ్రీనివాసరెడ్డి, పేరం సుబ్బారెడ్డి, డి.అశోక్, గురుతేజ, గంటా కృష్ణ, గంటా నవీన్, గంటా సంతోశ్, రంజిత్, గంటా శ్రీకాంత్, నరేంద్ర, హేమంత్, కొప్పుల వాసు, సారంగపాణి, బొంబాయి సాయి, సాగర్, సాయికుమార్, రాజేశ్, కాంతయ్య, శ్రీను ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు కామిరెడ్డి రామకొండారెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

**సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూడండి**

**సేవకుడిగా వచ్చా.. సేవ చేసే భాగ్యం కల్పించండి**

**బీఆర్ఎస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి మదన్‌లాల్**



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

వైరా టౌన్, అక్టోబర్ 13: బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని బీఆర్ఎస్ వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు మదన్‌లాల్ అన్నారు. వైరాలోని పరుచూరి గార్డెన్స్‌లో శుక్రవారం పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అధ్యక్షతన నిర్వహించిన బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు సేవకుడిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్క కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని, బీఆర్ఎస్ గెలుపునకు శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలు చూసి ప్రజలు బీఆర్ఎస్‌కు మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధమయ్యారన్నారు. నాయకులు, ప్రజాప్రతి నిధులు ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జునరావు, నంబూరి కనకదుర్గ, పసుపులేటి మోహన్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, నాగేశ్వరరావు, దారేల్లి కోటయ్య, సునీత, నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, సాదం రామారావు, భట్ట బద్రయ్య, రామారావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, సక్కుభాయి, సత్యంబాబు, సురేష్, బీబా, ప్రసాద్, కిలారి శ్రీనివాసరావు, చింతనిప్పు మురళి, వనమా చిన్న, మాదినేని ప్రసాద్, ఏదునూరి శ్రీనివాసరావు, మేడూరి రామారావు, మరికంటి శివ, లగడపాటి ప్రభాకర్, మేదరమెట్ల రాము, చల్లా సతీష్, ఏనుగంటి కృష్ణ, శివ, కామినేని శ్రీనివాసరావు, దొంతబోయిన గోపి, ఆదూరి ప్రేమ్‌కుమార్, శివ పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

**భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక అల**



జోనల్ క్రీడలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రియాంక అల

ములకలపల్లి, అక్టోబర్ 13: బాలికలు ఎందులోనూ తక్కువ కాదని అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ ప్రియాంక ఆల ఆకాంక్షించారు. ములకలపల్లి గురుకుల పాఠశాలలో శుక్రవారం ఆమె జోనల్ స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి మాత్రమే కాకుండా శారీరిక దృఢత్వానికీ ఉపకరిస్తాయన్నారు. క్రీడలు ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. తల్లిదండ్రులు అమ్మాయిలను ప్రోత్సహించాలని, చిన్నతనంలోనే వారికి వివాహం చేయడం నేరమన్నారు. పోటీల్లో 14 విద్యాలయాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జాయింట్ సెక్రటరీ సక్రూనాయక్, డీఐఈవో సులోచనారాణి, గురుకులాల ఆర్సీవో ప్రత్యూష, ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616